క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌దే విజయం



ఎన్కేపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న మహేందర్‌రెడ్డి

చేవెళ్ల: ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం ఖాయమని, ఎమ్మెల్యేగా కాలె యాదయ్య హ్యాట్రిక్ గెలుపు తథ్యమని బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకులు వనం మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్కేపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రతి ఇంటికి కేసీఆర్ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ సర్కార్ మళ్లీ రావాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బ్యాగరి లక్ష్మయ్య, వార్డు సభ్యులు యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరెడ్డి, దేవదాస్, రవీందర్, వెంకటేష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక క్షోభకు గురిచేయడం సరికాదు

పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి రమాదేవి



మాట్లాడుతున్న రమాదేవి

షాద్‌నగర్: తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే తమను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ షాద్‌నగర్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి రమాదేవి అన్నారు. బుధవారం రమాదేవి తన కూతురు, కుమారుడితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచార సమయంలో గుండె సంబంధిత సమస్యతో తీవ్ర అస్వస్థతకు గురై కిందపడి పోయి వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆయనకు 40శాతం గుండె నాళాలు మూసుకపోయినట్లు, లోబీపీ, షుగర్, జ్వరంతో ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. తమ కుటుంబం ఇబ్బందులో ఉంటే తమను కొంత మంది మానసిక క్షోభకు గురి చేస్తున్నారని విలేకరుల సమావేశంలో కంట తడిపెట్టుకున్నారు. తన భర్త పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో కొంత మంది బీజేపీ నేతలు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఖర్చును తప్పించుకోవడానికి ఇలా చేస్తున్నారని అబద్ధపు పోస్టులు పెట్టడం సరికాదన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువవుతుంటే కొంత మంది నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. బీజేపీలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన తన భర్తకు వస్తున్న ఆదరణను చూసి కొందరు నేతలు ఓర్వలేకనే టికెట్ రాకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఇబ్రహీంపట్నం: పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం శేరిగూడ సమీపంలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, అపరేట్ విధానం, మాక్ ఓటింగ్ నిర్వహణ, వీవీపాట్ స్లిప్‌లు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఓటింగ్ పూర్తైన అనంతరం ఏవీఎంల సీలింగ్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఇబ్బందులు వస్తే సంబంధిత ఉన్నతాధికారులకు, టెక్నికల్ సిబ్బందికి వెంటనే సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు.

ఆహార కల్తీతో అనారోగ్యం

ప్రిన్సిపాల్ ప్రభు

ఇబ్రహీంపట్నం: ఆహార కల్తీతో అనారోగ్య సమస్యలు వస్తాయని, కల్తీని గుర్తించేందుకు వర్క్‌షాపులు ఎంతో అవసరమని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రభు అభిప్రాయపడ్డారు. డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగ కన్వీనర్లు డా. రజిత, డా. మల్లికార్జున్ ఆధ్వర్యంలో బుధవారం ఆహార కల్తీని గుర్తించేందుకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ నేడు ఆహార పదార్థాలన్నీ కల్తీమయంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆహారం తినడం వలన వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులు కల్తీ ఆహారంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రసాయణ శాస్త్ర విభాగం కళాశాలలో ప్రత్యేక సదస్సును నిర్వహించడం అభినందనీయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: బీఆర్‌ఎస్‌లో చేరిన చెన్నారెడ్డిగూడ గ్రామస్తులు



మొయినాబాద్‌రూరల్: పార్టీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు, యువకులు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్
- పార్టీలో చేరిన జీడిగడ్డ తండా, వివిధ గ్రామాల నాయకులు, యువకులు
- ఎమ్మెల్యే కాలె యాదయ్యను మూడోసారి గెలిపించుకోవాలని పిలుపు

షాద్‌నగర్: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. వెలిజర్ల గ్రామం జీడిగడ్డ తండా కాంగ్రెస్‌కి చెందిన నాయకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ దాస్య నాయక్, సంతోశ్ నాయక్, చందు నాయక్, రవి నాయక్, రాము నాయక్ తదితరులు రవీందర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

చెన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన సుమారు 40 మంది పట్టణంలోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో యువ నాయకుడు మురళీ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పటోళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శివ, బాల్‌రాజ్, శ్రీను, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్: ఉద్యమకారుడు యాదయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలె యాదయ్య

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్యను మూడోసారి గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. శ్రీరాంనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవుఫ్, కృష్ణారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం..

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. బుధవారం మేడిపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మల్కపురం యాదయ్య బీజేపీ నుంచి ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఉద్యమకారుడు యాదయ్య బీఆర్‌ఎస్‌లో చేరడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశ్, బాల్‌రాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌రూరల్‌లో..

మొయినాబాద్‌రూరల్: ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. కంచమోనిగూడ, వెంకటాపూర్, చాకలిగూడ తదితర గ్రామాల నుంచి యువకులు, నాయకులు సర్పంచ్ మనోజ్‌కుమార్, ఉపసర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ రాజు, గ్రామ అధ్యక్షుడు వడ్ల రమేశ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్, మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీకి రక్ష అని పేర్కొన్నారు. మళ్లీ కాలె యాదయ్య ఎమ్మెల్యే కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.

ఓటుఅడిగే నైతిక హక్కు లేదు

- రేవంత్‌రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండానే అమలు చేస్తున్నాడు
- రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ రహిముల్లాఖాన్ నియాజీ

షాద్‌నగర్: కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్‌ఎస్ స్పోక్స్ పర్సన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ రహిముల్లా ఖాన్ నియాజీ అన్నారు. బుధవారం సాయంత్రం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రహిముల్లాఖాన్ నియాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ దేశాన్ని 56 ఏళ్ల పాటు పాలించిందన్నారు. ఆ పార్టీ వారు ముస్లిం మైనార్టీలను మోసం చేశాయని అన్నారు. కాని రాష్ట్ర ఏర్పాటుతో కేసీఆర్ పాలనలో ప్రశాంతత నెలకొందన్నారు. ఎక్కడ ఎలాంటి మతపరమైన అల్లర్లు కాని, ఘర్షణలు కాని చోటు చేసుకోలేదని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అభివృద్ధిలో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాపై పని చేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. షాద్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అంజయ్య యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, సలీం, జావీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రహిముల్లాఖాన్ నియాజీ

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

కందుకూరు: 108 వాహనంలో ఓ మహిళ ప్రసవించింది. ఈ ఘటన కందుకూరులో చోటు చేసుకుంది.ఈ గ్రామానికి చెందిన గర్భిణీ అనూషకు పురిటి నొప్పులు రావడంతో బుధవారం కుటుంబ సభ్యులు స్థానిక పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. మొదటి కాన్పు కావడంతో అక్కడి వైద్య సిబ్బంది హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో 108 వాహనంలో ఆమెను హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మగ శిశువును ప్రసవించింది. వారిద్దరికి ప్రథమ చికిత్స అందించి పేట్లబురుజులోని ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటీ కల్యాణ్, పైలెట్ అప్సర్ తెలిపారు.



అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

అయ్యప్ప మాలధారణ ప్రారంభం

పహాడీషరీఫ్: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మామిడిపల్లిలోని బాల మణికంఠ అయ్యప్ప దేవస్థానంలో బుధవారం మాలధారణ చేశారు. గురుస్వాములు మద్ది జగదీశ్వర్‌రెడ్డి, ప్రసాద్ గురుస్వాముల పర్యవేక్షణలో 52 మంది మాలవేసుకున్నారు. 41 రోజుల పాటు నియమ నిష్ఠల తో దీక్ష ను చేపట్టనున్నారు. ప్రతి ఏటా మాలధారణ వేసే వారి సంఖ్య పెరుగుతుందని గురుస్వామి తెలిపారు.

కేసీఆర్ మాటలు నమ్మొద్దు



ఎదిరలో మాట్లాడుతున్న పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణ స్వామి

- కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయి
- పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణ స్వామి

కొందుర్గు: సీఎం కేసీఆర్ చెప్పే మాయమాటలు నమ్మొదని, కర్ణాటక ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఎదిర గ్రామంలో పర్యటించారు. నారాయణ స్వామితో పాటు కర్ణాటక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్, పుదుచ్చేరి సీఎల్పీ నాయకులు అనంతరామ్ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలవుతున్నాయని చెప్పడానికి కర్ణాటక రాష్ట్రమే నిదర్శనంమన్నారు. అవసరమైతే కర్ణాటకలో ఇక్కడి వారికి ఎవరైనా బంధువులు ఉంటే తెలుసుకోవచ్చని సూచించారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని తెలిపారు. చేగిరెడ్డిఘనాపూర్‌లో నర్సింహారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కావలి రాజు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ కోఆర్డీనేటర్ మోహన్‌కుమార్, కాంగ్రెస్ స్థానిక ఎన్నిక పరిశీలకులు గులాం మొహమ్మద్, రజిత, బాల్‌రాజ్, చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు, సీపీఐ నాయకులు బుద్దుల జంగయ్య పాల్గొన్నారు.

బీజేపీకి అధికారం ఖాయం



ప్రచారంలో చంద్రప్ప, కేఎస్ రత్నం

- చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి చంద్రప్ప

శంకర్‌పల్లి: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కర్నాటక ఎమ్మెల్యే, చేవెళ్ల నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి చంద్రప్ప పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో, పట్టణ కేంద్రంలో, మండలంలోని కొత్తపల్లి, అంతప్పగూడ, పర్వేద గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నంతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అభ్యర్థి రత్నం మాట్లాడుతూ చేవెళ్ల అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలో డబుల్‌బెడ్రూం ఇళ్లను నిర్మించి స్థానికులకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకే మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్, కంజర్ల ప్రకాశ్, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీర్ల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

అరాచకపాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్‌ఎస్ అరాచక పాలన పోవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ, పోచారం, మెటిల్లా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధరణి పోర్టల్ తెచ్చి సామాన్యులను కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని మండిపడ్డారు. దళితులకు ఇస్తామన్న మూడెకరాల భూమి నేటికి ఇవ్వలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మూడు పర్యాయాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పిన.. స్థానిక ప్రజాప్రతినిధి దండుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. చేయి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేశ్, మడుపు వెంకటేశ్, గోవర్ధన్‌రెడ్డి , ప్రభాకర్‌రెడ్డి, తాల్లపల్లి వెంకటేశ్, చిన్నా , శ్రీశైలం పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- పోలీసుల తీరును ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

చేవెళ్ల: రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. బుధవారం తంగడపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి భీంభరత్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మంచి జరుగుతుందని ఆశించిన బీఆర్‌ఎస్‌తో నష్టపోయామని గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, డీసీసీ నాయకులు ఆగిరెడ్డి, మండల నాయకులు పాండు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరు గ్యారెంటీ కార్డుల పంపిణీ..

చేవెళ్ల, న్యాలట, ఆలూరు, పామెన, బస్తేపూర్, ఊరేళ్ల, కేసారం, తలారం, దేవునిఎర్రవల్లి, ముడిమ్యాల, రావులపల్లి, గుండాల, అల్లవాడ, చనువెల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని తెలిపారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత, సరిత, పీఏసీఎస్ చైర్మన్‌లు గోనె ప్రతాప్‌రెడ్డి, డీపీఆర్, ఆగిరెడ్డి, టీకుపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం లూటీ చేసి, భ్రష్టు పటించారని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ పేర్కొన్నారు. ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్. రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టాను సారంగా అనేక పథకాల్లో దోపిడీ చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేలకోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు.

ఓటమి భయం పట్టుకుంది..

కాలె యాదయ్యకు ఓటమి భయం పట్టుకుందని, ఖబడ్దార్ కాచుకో దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా? అని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డిలు ఆరోపించారు. బుధవారం షాబాద్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం రాత్రి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్‌పై లేని పోని ఆరోపణలతో కూడిన వాల్ పోస్టర్లు, సోషల్ మీడియాలో పార్టీ, అభ్యర్థిపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య అతని అనుచరులు దీనంతటికి కారణమని పేర్కొన్నారు. నవాబుపేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డిపై ఎమ్మెల్యే కాలె యాదయ్య అనుచరులు దాడి చేసి ఆయనపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన విషయం తెలిసిందేన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీల చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ నాయకుల కార్యాలయాలు ఇండ్లపై ఐటీ, ఈడీ దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చేవెళ్లలో భీంభరత్ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ అశోక్, సర్పంచ్ వెంకటేష్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, పీసీసీ మైనార్టీసెల్ ప్రధానకార్యదర్శి అశ్వక్అలీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్, తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భీంభరత్

బీఆర్‌ఎస్, బీజేపీలను నమ్మొద్దు



భీంభరత్‌తో కలిసి నడుస్తున్న వృద్ధురాలు

నవాబుపేట: బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు ఏకతాటిపై పనిచేస్తున్నాయని వారిని నమ్మి మోసపోతే గోసపడుతామని కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని పూలపల్లి, అక్నాపూర్, అత్తాపూర్, నారెగూడ, తిమ్మారెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్.. నియోజకవర్గంలో కాలె యాదయ్య కుటుంబ పాలన సాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు అండగా.. ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు శాయ శకుస్తాల కృషి చేస్తానన్నారు. పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటయ్య,సామ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎక్బాల్, పాల్గొన్నారు.

వారంటీ లేని గ్యారంటీలు



మాదిరెడ్డిపల్లిలో కాలె యాదయ్య ప్రచారం

- బీఆర్‌స్‌తోనే అభివృద్ధి సాధ్యం
- బీఆర్‌ఎస్ చేవెళ్ల అసెంబ్లీ అభ్యర్థి కాలె యాదయ్య

నవాబుపేట: కాంగ్రెస్ ఇస్తామంటున్న ఆరు గ్యారంటీలకు వారంటీ లేదని, అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ఆరోపించారు. బుధవారం మండలంలోని ఎక్‌మామిడి, ఎల్లకొండ, మైతాప్‌ఖాన్‌గూడ, మాదిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడా హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి ఏడాది క్రితం వరకు ఎక్కడ ఉన్నాడో తెలుసుకోవాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తి కావాలో.. నిత్యం ప్రజల మధ్య ఉండే వాళ్లు కావాలో ఓటర్లే ఆలోచన చేయాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే బీజేపీని నమ్మితే నట్టేట ముంచుతారన్నారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. మరోసారి అవకాశం ఇస్తే ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, రాంరెడ్డి, బందయ్యగౌడ్, నాగిరెడ్డి, చిట్టెం మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, ఆనంద్‌రెడ్డి, రంగారెడ్డి, ఎండీ రఫీ, మల్లేశం, పర్మయ్య, రత్నం, శివరాజ్, శాంతకుమార్, రాజ్‌శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.